రోజువారి నివేదికలు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : జిల్లాలో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ కొనసాగుతున్నదని, ఎంసీసీలో ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకునే చర్యలపై రోజువారీ నివేదికలను అందించాలని ఎంసీసీ నోడల్ అధికారి ఉష అన్నారు. బుధవారం ఎంసీసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బృందాల సిబ్బందికి ఆమె పలురకాల సూచనలు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జీపీఎస్ ట్రాక్ సిస్టమ్ ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లాలో ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లానలు మూలలా 5 చెక్ పోస్టులతోపాటు ప్రతి నియోజకవర్గంలోనూ మూడు బృందాల చొప్పున ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. ఈడీఎం, సీ-విజిల్ నోడల్ అధికారి నరేశ్ సీ-విజిల్ యాప్ పర్యవేక్షణ, వినియోగంపై శిక్షణ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్ బృందాలకు దిశానిర్దేశం చేశారు.

చంద్రయాన్-3పై క్విజ్ పోటీలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18: చంద్రయాన్-3 విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు గానూ భారత ప్రభుత్వం ఆన్‌లైన్‌లో isroquiz.mygov.in వెబ్‌సైట్ ద్వారా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల కోసం అక్టోబర్ 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు క్విజ్ పోటీల్లో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టిన విధానాన్ని, ఉపగ్రహాలకు సంబంధించిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేందుకు ఈ క్విజ్ పోటీలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఇస్రో నుంచి అప్పటికప్పుడు ఆన్‌లైన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కార బహుమతిని అందజేస్తారన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 9989921105ని సంప్రదించాలని డీఈవో కోరారు.

కార్యకర్తను పరామర్శించిన ఎంపీపీ

తెలకపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని రాకొండకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భారతమ్మ డెంగీ వ్యాధితో బాధపడుతున్నది. భారతమ్మను బుధవారం ఎంపీపీ మధు పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 18: అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మావతి జూనియర్ కళాశాలలోని ఇంటర్ చదువుతున్న విద్యార్థిని శైలజకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు రాఘవేందర్, సురేశ్,ఖాజా,ప్రిన్సిపాల్‌మురళీధర్‌రావు ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన సూయ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని పేర్కొన్నారు.

బిజినేపల్లిలో...

మండలంలోని పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సుప్రజాత, శ్రీజ, మదన్ మోహన్‌రెడ్డి, గౌస్, వినోద్, గోపి, పద్మజ, రేవతి, రామకృష్ణ, రాంచందర్, నిజాముద్దీన్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో ముమ్మరంగా తనిఖీలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి బుధవారం ఉదయం 6గంటల వరకు నిర్విరామంగా చేపట్టిన తనిఖీల్లో నగదు, లిక్కర్ పట్టుబడినట్లు ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. జిల్లా మొత్తంలో 16 క్యాష్ సీజ్ కేసులు చేసి రూ.8,70,630 సీజ్ చేశామని, రూ.38,553 విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. 21 కేసులు చేసి 80 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సీ తెలిపారు.

మర్రి అన్నకు అండగా ఉంటాం

- బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం
- పార్టీలో చేరిన ఎండబెట్ల, పెద్దముద్దునూరు, మారేపల్లి, చర్లతిర్మలాపూర్ గ్రామస్తులు
- అభివృద్ధిని చూసి ఆదరించాలి
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. వారం రోజులుగా రోజుకు వంద మంది చొప్పున వివిధ పార్టీల నాయకులు అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి అండగా ఉంటామని పలువురు కులసంఘాల నాయకులు పేర్కొంటున్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో కుమ్మరి కులస్తులు నర్సింహా, చిన్న రాములు, సుల్తాన్, జంగయ్య, లోకేశ్, రవి కుమార్, రాములు, కృష్ణయ్య, బాలయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, శివ, కాశీం, శివ కుమార్, హరీశ్, శ్రీను, శేఖర్, నీలయ్య, మహేశ్, రాములు, వెంకటయ్యతోపాటు 25మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో నాగర్‌కర్నూల్‌ను జిల్లాగా ఏర్పాటు చేయడంతోపాటు అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. పదేండ్ల కిందట నాగర్‌కర్నూల్‌కు, ఇప్పటి పరిస్థితులను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. పట్టణాన్ని, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కారుకు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

పెద్దముద్దునూర్‌లో..

ఎమ్మెల్యే మర్రి అన్నతోనే అభివృద్ధి సాధ్యమని మండలంలోని పెద్దముద్దునూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. పెద్దముద్దునూర్‌కు చెందిన 25 మంది కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కుర్మయ్య, కాశన్న, సుధాకర్, సలేశ్వరంరెడ్డి, చిన్నారెడ్డి, సాధిక్, ఎండీ సలీం, ఎండీ కరీమ్, సుధాకర్ యాబవ్, కేశ వ్లు, బాలస్వామి, మధు, బాలస్వామిచారి, లింగస్వామి ఉన్నారు.

మారేపల్లి గ్రామస్తులు..

తిమ్మాజిపేట, అక్టోబర్ 18 : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలంతా అండగా నిలవాలని, అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుంచి గులాబీ గూటికి చేరుతున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మారేపల్లికి చెందిన శంకర్, చందు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే మర్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎ స్‌లో చేరిన వారిలో గుర్రప్ప, పెంటయ్య, అంజలయ్య, బాలస్వామి, సుధాకర్, మహేశ్, మల్లేశ్, శంకర్, రాములు, శివ, మధు, విజయ్, శ్రీకాంత్, సందీప్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్లతిరుమలాపూర్ గ్రామస్తుల చేరిక..

తాడూరు, అక్టోబర్ 18 : మండలంలోని చర్లతిరుమలాపూర్‌కు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరారు. గ్రామానికి చెందిన 8వ వార్డు మెంబర్ మల్లేశౌ డ్‌తోపాటు స్వామి, శివ, నాగేశ్, నానితోపాటు పలువురు యువకులు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్, నాయకులు కృష్ణయ్య, జగన్నాథం, లక్ష్మయ్య, నర్సింహా, నారాయణ, రామన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పెద్దముద్దునూర్ కార్యకర్తలతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Shainpally Village కి చెందిన Rathlavath Mangamma W/o Rathlavath Laxman, aged 42 years, Occ: House hold, R/o H.no.5-72, Shainpally thanda, Shainpally Village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential H.No.6-242, total admeasuring 358.22 sq.Yards, along with open place, AC Sheets roof plinth area 720 sq.fts.,situated within the limits of Shainpally Village, Bijinepally Mandal, Nagarkurnool Dist.,
Bounded by: East: Primary School, **West:** Open place of Rathlavath Anjaneyulu, **North:** Road, **South:** Agriculture land of Rathlavath Denya Naik

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అన్నపూర్ణాదేవీగా దుర్గామాత

వెయ్యి కలశాలతో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు రూ.40లక్షలతో వాసవీమాతను మహాలక్ష్మి రూపంలో అలంకరించారు. అదేవిధంగా సప్తనదుల నుంచి తరలించిన జలాలతో ప్రత్యేక కలశ పూజలు నిర్వహించి వెయ్యి కలశాలతో వెయ్యి మంది జంటలతో ఆలయంలో ఊరేగింపు నిర్వహించి ఉత్సవ విగ్రహానికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని పాలెం అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత బుధవారం నాలుగో రోజు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన చేశారు. బతుకమ్మ ఆడారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మహాలక్ష్మీదేవీగా అమ్మవారు..

తిమ్మాజిపేట, అక్టోబర్ 18 : మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

దుర్గామాతకు పూజలు

తాడూరు, అక్టోబర్ 18 : మండలంలోని చర్లతిరుమలాపూర్‌లో బుధవారం దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. మహిళలు బతుకమ్మ, కోలాటాలు ఆడారు. అంతకముందు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED
★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

PLOT FOR SALE
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

CHANGE OF NAME
★I, KATHAL HUSSAIN, S/o. Sardhar Ahmed, R/o. H.No. 1-121/A, Ankilla (Vi), Koialkonda-Mandal, Mahabubnagar Dist.-509 371, TS, have Changed My Name as MD KATHAL HUSSAIN.
NT-320254

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794